www.vedikadaily.com

# వేదిక

శుక్రవారం డిజిటల్ డైలీ 25-10-2024

ఇండిపెండెంట్ జర్నలిజానికి వేదిక..

సమస్య ఏదైనా
దాని వెనుక ఎవరున్నా
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తాం
మీకు తెలిసిన ప్రజా సమస్యలను
మాకు తెలియజేయండి
vedikadaily@gmail.com

## ఎవరు భయపడొద్దు.. ప్రతి ఒక్కరి

# లెక్క తేలుద్దాం




**బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడొద్దు**

**మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి లెక్క తేలుద్దాం**

**బీఆర్ఎస్ కార్పొరేటర్లకు కేటీఆర్ ధైర్యం**

బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని.. మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి లెక్క తేలుద్దామని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధైర్యం చెప్పారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి నరసమ్మ మృతి చెందడంతో గంగులను ఇవాళ కేటీఆర్ పరామర్శించారు. గంగుల తల్లి నరసమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం కరీంనగర్ బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా "తమపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారంటూ" కొందరు కార్పొరేటర్లు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అందరి పేర్లు రాసి పెట్టుకోవాలని, మనం అధికారంలోకి వచ్చాక వాళ్ల లెక్క తేలుద్దామని కేటీఆర్ కార్పొరేటర్లకు ధైర్యం చెప్పారు.

- వేదిక / కరీంనగర్ బ్యూరో

political

## పోలీసు కానిస్టేబుళ్లతో కూలీ పనులా..?

**కాంగ్రెస్ సర్కార్‌పై ఎమ్మెల్యే సబిత ఫైర్**



మొన్న నల్లగొండ, నిన్న వరంగల్, నేడు సిరిసిల్ల, డిచ్‌పల్లి పోలీస్ బెటాలియన్లలో ఆందోళన చేస్తున్న పోలీసు కానిస్టేబుల్ భార్యల ఆవేదన.. అరణ్య రోదనేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. మూడు రోజులుగా వివిధ బెటాలియన్లలో పోలీస్ కానిస్టేబుళ్ల భార్యలు చేస్తున్న ఆందోళన ప్రభుత్వానికి పట్టదా..? అని ఆమె నిలదీశారు. పోలీసు విధులు కాకుండా కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చేయిస్తున్నారంటూ.. ఆయా బెటాలియన్ల ముందు పోలీసుల భార్యలు ఆందోళనకు దిగడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని సబితా మండిపడ్డారు. భార్యలు రోడ్డెక్కితే భర్తలను సస్పెండ్ చేస్తారా? పోలీసుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకొంటోందన్నారు.

- వేదిక / హైదరాబాద్

## హనుమకొండ జిల్లాలో విషాదం..

**ఆర్టీసీ బస్సులో మహిళ మృతి**

హనుమకొండ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన అంకిల్ల కవిత(36) విషజ్వరంతో ఆర్టీసీ బస్సులో గురువారం మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కవిత జ్వరంతో బాధపడుతుండడంతో మూడు రోజుల క్రితం చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ వైద్యం చేయించుకుని తిరిగి స్వగ్రామానికి భర్త కుమారస్వామితో ఆర్టీసీ బస్సులో బయలుదేరారు. గూడూరు గ్రామం వద్దకు రాగానే చెమటలు పట్టి స్పృహ కోల్పోయింది. నిద్రపోయి ఉండవచ్చనుకున్న భర్త వంగపల్లి రావడంతో కిందకు దిగేందుకు లేపడంతో లేవలేదు. బస్సులో కూర్చున్న సీటులోనే చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

- వేదిక / వరంగల్



## జానీ మాస్టర్‌కు బెయిల్ వచ్చేసింది

**షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ**

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఎట్టకేలకు బెయిల్ మంజూరైంది. తెలంగాణ హైకోర్టు జానీ మాస్టర్‌కు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లేడీ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో ఆయన గత రెండు వారాలుగా చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కాగా, ఇటీవలే జానీ మాస్టర్ తనకు వచ్చిన జాతీయ అవార్డు ను తీసుకునేందుకు రంగారెడ్డి జిల్లా ఫోక్సో కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు.

- వేదిక / హైదరాబాద్

# అక్రమ కేసులు సరికాదు



**వేదిక న్యూస్, అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండల కేంద్రం లోనీ ఏడు గ్రామాల్లో నివసిసు న్న ప్రజలు రాకపోకలకు బ్రిడ్జి లేక తీవ్ర ఇబ్బందిగా ఉండటం తో ఆ సమస్యను ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లడం కొరకు శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారనీ వారు ఎక్కడ కూడా ప్రభుత్వ ఆస్తులు గాని ప్రైవేటు ఆస్తులు గాని ధ్వంసం చేయలేదనీ అలాంటి వారిపై కేసులు ఎలా పెడతారనీ, తక్షణమే కేసులు వెనక్కి తీసుకోవాలని, కేసులు పెట్టి భయపేడితే సమస్య పరిష్కారం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుసున్న కూడా బ్రిడ్జి నిర్మించక పోవడం,ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆస్పత్రికి వెళ్ళాలన్న, 108 అంబులెన్స్ వెళ్లేందుకు కూడా ఆ గ్రామాలకు దారి లేకపోయిందనీ, వారి సమస్య అధికారుల కళ్ళకు కనపడట్లేదా అంటూ ప్రభుత్వ అధికారులు మొద్దు నిద్ర వదిలి సమస్యను వెంటనే పరిష్కరించాలని తంబల్ల రవి డిమాండ్ చేశారు.

# నాటు సారా అమ్మకాలపై మహిళలు దాడి



**వేదిక / చర్ల :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన స్థానిక మహిళలు నాటు సారా అమ్మే వారిపై బుధవారం రాత్రి ఉక్కు పాదం మోపారు. స్థానిక మహిళలు గ్రామాల్లోని కొంతమంది ఇళ్ల వద్ద క్యాన్ లలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న నాటు సారాను పట్టుకొని అక్కడే పారబోసినారు.గ్రామంలోని నాటు సారా అమ్మే వారికి అక్కడ మహిళలు ఎన్నిసార్లు చెప్పినా తమ పద్ధతి మార్చుకోకపోవడంతో ఓ ఇంటి వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉన్న నాటు సారాను, సారా రవాణా దారుడిని అడ్డుకొని క్యాన్లలో ఉన్న నాటు సారాను పారబోసి, మరోసారి నాటు సారా అమ్మకాలకు పాల్పడితే స్థానిక పోలీస్ స్టేషన్కు అప్పజెప్తామని అన్నారు.దీంతో పలువురికి నాటు సారా సరఫరా చేసే రవాణా దారుడు అక్కడి నుండి పరారయ్యాడు. గ్రామంలోని నాటు సారా అమ్మకాలు ఎవరైనా జరిగిపినట్లైతే కఠిన చర్యలు తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పచెప్తామని తెలియజేశారు. మండలంలోని నాటు సారా అమ్మకాలు పెరిగిపోతున్నాయని తక్షణమే ఎక్సైంజ్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళ కోరుతున్నారు.

# మైనర్ ను వ్యభిచారంలోకి దింపిన తల్లి

**- నిందితురాలికి జీవితఖైదుతో పాటు రూ.12లక్షల జరిమాన**

**వేదిక / ఎల్బీనగర్ :** మైనర్ అయిన స్వంత కూతురిని బలవంతంగా బంధించి వ్యభిచారంలోకి దింపిన మహిళకు జీవిత ఖైదుతో పాటు రూ. 2.96లక్షల జరిమాన విధిస్తు రంగారెడ్డి జిల్లా స్పెషల్ సెషన్స్ న్యాయమూర్తి హరీష తీర్పునిచ్చారు.పోలీసులు,పిపి కోమలత తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మంకు చెందిన బోడిగడ్డ సంధ్య(35) డైలీ లేబర్ కాగా గత రెండేళ్ల క్రితం నుండి మైనర్ అయిన తన కూతురుని బలవంతంగా బంధించి వ్యభిచారంలోకి దింపింది.గత యాడాది అక్టోబర్ 24న హయత్ నగర్ పోలీసులు ఓ వ్యభిచార గృహంపై దాడి చేసిన సమయంలో మైనర్ బాలికను తన కన్న తల్లి వ్యభిచారంలోకి దించినట్లు తేలింది.దీంతో పోక్సో,జ్యూవెనల్, అత్యాచార,కిడ్నాఫ్ తో పాటు పలు సెక్షన్స్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి ఆధారాలు సేకరించి నిందితురాలిని రిమాండ్ తరలించి కోర్టులో ఆధారాలు సబ్మిట్ చేశారు.సాక్షాదారాలు పరిశీలించిన కోర్టు తీర్పు చెప్పింది.ఈ కేసులో నిందితురాలికి శిక్షపదేవిధంగా ఆధారాలు సేకరించిన పోలీస్ సిబ్బందిని రాచకొండ సిపి అభినందించారు. బాధితురాలికి రూ. 12లక్షల నష్టపరిహారం అందజేసినట్లు తెలిపారు.

# పర్ణశాల ఆలయంలో మాస కళ్యాణం





**వేదిక / దుమ్ముగూడెం :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పర్ణశాల దేవాలయంలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని గురువారం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి మాస కల్యాణం ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా స్వామివారికి విశేష తిరుమంజనం నిర్వహించి, సాంప్రదాయానుసారంగా అన్ని వైదిక కార్యక్రమాలను అర్చక సిబ్బంది ఆచరించి స్వామివారికి కల్యాణం నిర్వహించడం జరిగినది.ఇట్టి కల్యాణ మహోత్సవమును భక్తులు అధిక సంఖ్యలో తిలకించారు. అనంతరం భక్తులకు బెల్లంపొంగలి ప్రసాధమును అందించుట జరిగినది.ఈ బృహత్కార్యములో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, అర్చకులు ప్రతాపురం భార్గవాచార్యులు, శేషం కిరణ్ కుమారాచార్యులు, భాస్కరాచార్యులు, నలదీగల నరసింహాచార్యులు సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

# విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ



**వేదిక / చర్ల :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వసుధ ఫౌండేషన్ ద్వారా జోగి రాజు,తుర్రం రవి ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు,నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలు అయినా బోధనెల్లి, బూరుగుపాడు, చింతగుప్ప, ఆర్ కొత్తగూడెం గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వసుధ ఫౌండేషన్ ద్వారా పెన్నులు, నోటు పుస్తకాలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా తుర్రం రవి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తే మంచి ప్రగతిని సాధిస్తారని, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవన రూపురేఖలు మార్చొచని అన్నారు. ఇక్కడ ఉన్న గిరిజన విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు కోరారు. ఈ కార్యక్రమంలో బోధనెల్లి, చింతగుప్ప బూరుగుపాడు, ఆర్.కొత్తగూడెం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసుధ ఫౌండేషన్ సిబ్బంది కారం నరసింహారావు, కూరం వెంకటేశ్వర్లు, కేప గణేష్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ కృషి ఫలితమే యం.సి క్వార్టర్లకు పార్కింగ్ షెడ్‌లు

**వేదిక / మణుగూరు :** కార్మిక సంక్షేమ దృష్ట్యా యాజమాన్యం యం సి క్వార్టర్ లకు పార్కింగ్ షేడ్ లు ఏర్పాటు చేయడం అభినందనీయమైన అంశం అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తెలియచేశారు. యం సి క్వార్టర్ లకు పార్కింగ్ షెడ్ నిర్మాణం లేకపోవడం వల్ల కార్మికులు వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను టి బి జి కె యస్ గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న హాయంలో యాజమాన్యం దృష్టి కి తీసుకవెళ్లి అందుకు అవసరమైన నిధులను మంజూరు చెపించడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఉచిత చేప పిల్లలు పంపిణీ



వేదిక / అశ్వారావుపేట : మత్స్యశాఖ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం స్థానిక యంపిడిఓ కార్యాలయంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ పంపిణీ చేయడం జరిగింది. అశ్వారావుపేట మండలంలో గల గ్రామ పంచాయతీ మరియు మత్స్య సహకార సంఘాల పరిధిలో ఉండే 49 చెరువులకు గాను మొత్తం 3,00,000 బొచ్చె, రోహు, బంగారు తీగ రకాల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి యం.డి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు శ్రీ జోగా బుచ్చయ్య, మత్స్యశాఖ మండల ఇంచార్జ్ మిడియం మంగరాజు, సిబ్బంది కోటేశ్వరరావు, భార్గవ్, సూర్య ప్రకాష్, ఎంపీడీఓ, తహశీల్దార్, మత్స్య సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అరేపల్లి బాబురావు గౌడ్ భౌతిక కాయానికి నివాళి



వేదిక / అశ్వారావుపేట : అశ్వారావుపేట పట్టణంలో గీత కార్మికుడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆరేపల్లి బాబురావు గౌడ్ గురువారం ప్రమాదవ సత్తూ చనిపోయిన వార్త తెలిసి వారి నివాసానికి వెళ్ళి ఆయన భౌతిక కాయానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబురావు గౌడ్ భౌతిక కాయం మీద బిఆర్ఎస్ జెండా ను కప్పి సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని, బిఆర్ఎస్ పార్టీ అంటే తనకు చాలా ఇష్టం అని పార్టీ కోసం కష్టపడే ఒక మంచి వ్యక్తిని కోల్పోయినందుకు చాలా బాధగా ఉందన్నారు. నివాళు లు అర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరాపు సంపూర్ణ, గోవింద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు వితరణ



వేదిక / దుమ్ముగూడెం : మండలంలోని పర్ణశాల పంచాయతీ ముసలిమడుగు గ్రామంలో మూడు రోజుల కిందట అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత వాగే సత్యం కుటుంబానికి ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం దేవాలయం వ్యవస్థాపకులు శివ నాగ స్వామి స్పందించి ప్రమాద బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం 2 వేల రూపాయల నగదు, నిత్య వసర వస్తువులు గురువారం అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న సత్యం కుటుం బాన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవా లని కోరారు. ఈ కార్యక్రమం లో మహేష్ భార్గవకుశ, దేవ, తెల్లం హరికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబు, గజేంద్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



వేదిక / దుమ్ముగూడెం : రోడ్డు ప్రమాదంలో బైకు అదుపు తప్పి ప్రమాదానికి గురై యువకుడు మృతి చెంది మరో యువకుడుకి తీవ్ర గాయాలు ఆయన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొత్త నారాయణరావుపేట గ్రామానికి చెందిన పాయం జంపన్న(20) తండ్రి రామ్మూర్తి మిత్రుడు కొమరం వీర్రాజు తో కలిసి లక్ష్మీనగరం గ్రామానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా కోడి వారి గుంపు మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది ఈ ప్రమాదంలో పాయం జంపన్న అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు కొమరం వీర్రాజు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు 108 సమాచారం అందించి వీర్రాజును ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన వైద్యం కొరకు భద్రాచలం తీసుకెళ్లారు. మృతి చెందిన యువకుడు జంపన్న ఇటీవల ఇంటర్ పూర్తి చేశాడు సర్టిఫికెట్స్ కోసం మీ సేవకు వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు.

# రూ.500ల కోసం మహిళ హత్య

## - జీవితఖైదు విధించిన ఎల్బీనగర్ కోర్టు

వేదిక /ఎల్బీనగర్: ఐదు వందల కోసం గుర్తు తెలియని మహిళను దారుణ హత్య చేసిన ఘటనలో నిందితుడికి రంగారెడ్డి జిల్లా 9వ అదనపు కోర్టు జీవిత ఖైదు విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని ముసారాంబాగ్ సలీమ్ నగర్ కు చెందిన వేముల గోపి(25) అబ్దుల్లాపూర్ మెట్ లో వాటర్ ట్యాంకర్ డ్రైవర్గా పని చేస్తున్నాడు. 2021 నవంబర్ 12 పెద్దఅంబర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డులోని సంపూర్ణ హోటల్ ఎదురుగా ఉన్న గండిచెరువు బ్రిడ్జి సమీపంలోని సర్వీస్ రోడ్డు వెంబడి ఉన్న చెట్లకు నీళ్లు పోయడానికి వెళ్లాడు. అక్కడ నీటి తొట్టిలో సుమారు 35ఏళ్ల వయస్సు ఉన్న గుర్తు తెలియని మహిళ మృతదేహం తేలియాడుతూ కనిపించింది. దీంతో అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు



పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికంగా పోలీసులు విచారణ చేపట్టి సాక్ష్యాధారాలు సేకరించారు. మహిళను హత్య చేసింది సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన షేక్ బడేమియా(24)ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడు ఆ మహిళను నమ్మించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందిగుడిపై నల్గొండ జిల్లా చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఛార్జ్ షీట్ అనంతరం విచారించిన కోర్టు బడేమియాను నిందితుడిగా తేల్చి జీవితఖైదుతో పాటు రూ. 10వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది కాగా హత్యకు గురైన మహిళ వివరాలు మాత్రం ఇప్పటివరకు తెలియలేదు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఎల్బీనగర్ డీసీపీ, వనస్థలిపురం ఏసీపీ, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ సిబ్బందికి రాచకొండ సిపి అభినందనలు తెలిపారు.